క్లుప్తంగా

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

టీటీడీ జిల్లా ఉపన్యాసకులు రాంరెడ్డి



జగ్గంపేటలో గోపూజ, భజనను ప్రారంభిస్తున్న గ్రామస్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఆధ్యాత్మికతతోనే ఆసలైన మానసిక ప్రశాంతత లభిస్తుందని టీటీడీ జిల్లా ఉపన్యాసకులు రాంరెడ్డి అన్నారు. శ్రావణమాసం పురస్కరించుకొని మండలంలోని జగ్గంపేట హనుమాన్ ఆలయంలో మంగళవారం రాత్రి నుంచి ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందులో భాగంగా ఉపన్యాసాలు, భజనలు 15 వరకు కొనసాగుతాయన్నారు. 16న ఉదయం గోపూజ, వరలక్ష్మీపూజ, కుంకుమార్చనలు, అన్నదానం ఉంటాయన్నారు. కార్యక్రమాలకు భక్తులు భారీగా హాజరై జయప్రదం చేయాలన్నారు. మాజీ సర్పంచ్ మాంతప్ప, గ్రామపెద్దలు నాగిరెడ్డి, పాండురంగారెడ్డి, ప్రభు, సిద్ధాగౌడ్, సంతోష్, మానిక్యరెడ్డి, కిష్టాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న ఏఎస్‌ఐ

వెల్దుర్తి(తూప్రాన్): పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బుధవారం ఉదయం సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ సదాత్‌మియా మాట్లాడుతూ.. మా ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌ల్లో ఓటీపీ, ఓఎల్‌ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని, వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. ఒకవేళ సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ సదాత్‌మియా, కానిస్టేబుల్స్ ప్రశాంత్, రామయ్య పాల్గొన్నారు.

దివ్యాంగులకు స్కూటీలు



సిద్ధంగా ఉన్న 4 వీలర్ స్కూటీలు

మెదక్ కలెక్టరేట్: దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన 4 వీలర్ స్కూటి పథకానికి జిల్లా నుంచి 7 మంది ఎంపికయ్యారు. ఈనెల 15న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ లబ్ధిదారులకు స్కూటీలను అందజేయనున్నారు. జిల్లాలోని నార్సింగి(1), కౌడిపల్లి(2), పాపన్నపేట(2), రేగోడ్(1), హవేళిఘణాపూర్(1) మండలాలకు చెందిన దివ్యాంగులకు ఎంపిక చేసినట్లు డీడబ్ల్యూఓ బ్రహ్మాజీ తెలిపారు. స్కూటీల పథకానికి ఎంపికైన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2022 – 23 సంవత్సరానికి ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఈ స్కూటీలు అందజేస్తామని తెలిపారు. అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రెండు ల్యాప్‌టాప్‌లు, ఒక మొబైల్ రావాల్సి ఉన్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు.

కొనసాగుతున్న జ్వర సర్వే



బూర్గుపల్లిలో ఇంటింటి సర్వేలో పాల్గొన్న వైద్యసిబ్బంది

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో జ్వర సర్వే కొనసాగుతోంది. బుధవారం మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో పల్లె దవాఖాన వైద్యులు సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేశారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో పాటు మలేరియా, డెంగీ తదితర రోగాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి నివారణ కోసం ప్రజలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది యాదయ్య, సాయిలు, వెంకటేశం, ఆశ వర్కర్లు తదితరులున్నారు.



నిజాంపేట(మెదక్): తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ విజయ్ కుమార్



నర్సాపూర్: తమ ఇంటిపై జాతీయ జెండాతో రాజమణి, మురళీయాదవ్ దంపతులు



టేక్మాల్(మెదక్): జాతీయ జెండాలతో నాయకులు

ప్రతీ ఇంటిపై త్రివర్ణ పతాకం

నర్సాపూర్: ప్రతీ ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలని ఉమ్మడి మెదక్ జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ రాజమణి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్ దంపతులు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్ ఘర్ తిరంగా పిలుపు మేరకు బుధవారం తమ ఇంటిపై జాతీయ జెండా ఏర్పాటు చేశామని వారు చెప్పారు. ప్రతీ ఇంటి వద్ద జాతీయ త్రివర్ణ పతాకం ఏర్పాటు చేయాలని జెడ్పీ ఉన్నత బాలుర పాఠశాల హెడ్మాస్టర్ విఠల్ సూచించారు. బుధవారం 78 ఆకృతిలో విద్యార్థులు కూర్చున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరేశం, సామ్యానాయక్, వెంకట్‌రెడ్డి, సుచరిత, లక్ష్మి, సునీత, పుష్పలత, శ్రీకాంత్‌గౌడ్, బాలకిషన్, శ్రీనివాస్, రమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ పాఠశాలలో 78 ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన

హర్ ఘర్ తిరంగా

నిజాంపేట(మెదక్): ప్రధాన మంత్రి మోదీ నరేంద్రమోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగాలో భాగంగా మండల కేంద్రంలో జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు దేశభక్తిని చాటుకోవాలని తెలిపారు. ఇందుకోసం ప్రతీ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ స్వామి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో ..

టేక్మాల్(మెదక్): హర్ ఘర్ తిరంగాలో భాగంగా బీజేపీ మెదక్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ మల్లిక అశోక్, మండలాధ్యక్షుడు నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టేక్మాల్ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు వినోద, పార్వతి, అంజుల, సరస్వతి, ఉమా, జ్యోతి, సరళ, సంధ్య, మల్లీశ్వరి, మాధవి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సక్రమంగా చెల్లించాలి



మాట్లాడుతున్న ఏపీఎం వెంకటేశ్వర్లు

శివ్వంపేట(నర్సాపూర్): బ్యాంకుల్లో నుంచి తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాల్సిన బాధ్యత గ్రూపు సభ్యులపై ఉందని ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామంలో వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తేనే ప్రభుత్వం నుంచి సబ్సిడీ రావడంతో పాటు కొత్తవారికి రుణాలు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు సుమలత, సీసీ సరిత, వీఏఓ సత్యం, తదితరులు ఉన్నారు.

సన్మానం



గిరిజన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సేవా సంఘం ప్రతినిధులు

నర్సాపూర్: తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రమోషన్లు పొందిన గిరిజన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రమోషన్ పొందిన గిరిజన ఉపాధ్యాయులు, డాక్టరేట్ పొందిన బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసిరాంలను బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాథోడ్ సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షుడు రాంచందర్‌నాయక్, ఎంఈఓ బుచ్యానాయక్, ప్రతినిధులు మణీరాంనాయక్, పెంట్యానాయక్, మాంజ్యా, అర్జున్, చెన్న, శ్రీనివాస్, దేవిసింగ్, విఠల్, బాల్‌రాజ్, బుచ్యానాయక్, ప్రతాప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

చిన్నశంకరంపేట(మెదక్): మోడల్‌స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని మండలంలోని మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం మండల కంద్రంలోని మోడల్‌స్కూల్ ప్రధాన ద్వారం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డులతో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక్కోచోట 11 ఏళ్లుగా పనిచేస్తున్నామని, బదిలీలు లేకపోవడంతో తమ కుటుంబాలకు దూరమై ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు కూడా సమయానికి అందడంలేదని, ప్రభుత్వం వెంటనే వేతనాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, సాయిచరణ్, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, సంజీవ్‌కుమార్, శివ, నరసింహ, స్రవంతి, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ శుభ్రం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని పీహెచ్‌సీ పరిసరాలను అధికారులు శుభ్రం చేయించారు. బుధవారం ఎంపీడీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేయించారు. పీహెచ్‌సీలో మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. ఏపీఓ పుణ్యదాస్ కారోబార్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

శిక్షణతో ఆలోచనలకు పదును



శిక్షణ పొందిన విద్యార్థులతో ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు

నర్సాపూర్: శిక్షణతో విద్యార్థుల్లో ఉన్న ఆలోచనలకు పదును పెట్టవచ్చని భీమవరం శ్రీ విష్ణు మహిళా ఇంజనీరింగు కాలేజీ ప్రొ. సుబ్బారావు అన్నారు. శ్రీవిష్ణు మహిళా ఇంజనీరింగు కాలేజీ ఆధ్వర్యంలో పట్టణంలోని విష్ణు ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు మూడు రోజులుగా వినూత్న ఆలోచనలు – సృజనాత్మకత పెంపొందింపు అంశంపై శిక్షణ ఇచ్చారు. బుధవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. కాలేజీ ప్రొఫెసర్లు సుబ్బారావు, రాము, పాఠశాల ప్రిన్సిపాల్ జామి, వైస్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్, ఫిజిక్స్ టీచర్ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చేగుంటలో కొవ్వొత్తుల ర్యాలీ

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో బుధవారం సాయంత్రం బంగ్లాదేశ్ ఘటనలకు నిరసనగా హిందూధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి గణేశ్ మాట్లాడారు.

16న స్పాట్ అడ్మిషన్లు

నర్సాపూర్: పట్టణంలోని అప్‌గ్రేటెడ్ గిరిజన గురుకుల కాలేజీలో ఖాళీల భర్తీ కోసం 16న స్పాట్ అడ్మిషన్ల చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ రవి తెలిపారు.

పద్మశాలీలు ఐకమత్యంగా ఉండాలి

- పద్మశాలి సంఘ రాష్ట్రకన్వీనర్ మల్లేశం



కన్వీనర్ మల్లేశంను సన్మానిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

పెద్దశంకరంపేట(మెదక్): పద్మశాలీలు ఐకమత్యంగా ఉండాలని రాష్ట్ర పద్మశాలి సంఘ కన్వీనర్ బూర మల్లేశం అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని మార్కెండేయ మందిరంలో పద్మశాలి రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పద్మశాలీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందించేలా పోరాటం చేస్తామన్నారు. సభ్యుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని, మండల కేంద్రంలో రూ.50 లక్షలతో కమ్యూనిటీహాల్ ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో జరగబోయే సంఘ ఎన్నికల్లో రాట్నం గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వీరభద్రయ్య, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు, సభ్యులు మల్లేశం, గుజ్జరి అనిల్, పడాల రవి, కృష్ణమూర్తి, నవీన్, ఉపేందర్, సంగమేశ్వర్, రవి తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానంపై అవగాహన అవసరం

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ దామోదర్

నర్సాపూర్ రూరల్: అవయవ దానంపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ అన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవయవ దానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. అవయవ దానంపై స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. అవయవ దానంపై ఉన్న అపోహలను పూర్తిగా విడనాడాలన్నారు. అకస్మాత్తుగా ప్రమాదంలో మృతి చెందిన అవయవాలు వృథాగా బూడిద పాలు కాకుండా ఇతరులకు దానం చేస్తే వారి ప్రాణాలను కాపాడిన వారు అవుతారన్నారు. మోటివేటర్ వడ్డీ బాబురావు మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఇన్‌చార్జిలు డాక్టర్ సురేష్ కుమార్, హేమంత్, వాలంటీర్లు ప్రణయ, సాదియా, స్వాతి పవన్ అవయవ దానం ప్రాముఖ్యతపై ప్రసంగించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి విష్ణువర్ధన్‌రెడ్డి, లెక్చర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



విగ్రహదాతను సన్మానిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

మనోహరాబాద్(తూప్రాన్): మండల పరిధిలోని రంగాయిపల్లి ఉన్నత పాఠశాలలో సరస్వతిదేవి విగ్రహం ఏర్పాటు చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి, మాజీ వార్డు సభ్యుడు ఐలేశ్‌యాదవ్ ముందుకొచ్చి సొంత ఖర్చులు రూ.2.50 లక్షలతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని డీఈఓ రాధాకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థిని డీఈఓతో పాటు పలువురు అభినందించారు. అనంతరం విగ్రహదాతను పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. అంతకుముందు పురోహితులు రాము ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంజీవరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాదచారులపై దూసుకెళ్లిన వాహనం



నార్సింగిలో పాదచారులపైకి దూసుకువెళ్లిన వాహనం

చిన్నశంకరంపేట(మెదక్): బొలెరో వాహనం అదుపుతప్పి నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తులను ఢీకొట్టిన సంఘటన నార్సింగి మండల కేంద్రంలోని జెడ్పీపాఠశాల ఎదురుగా చోటు చేసుకుంది. నార్సింగి ఎస్‌ఐ అహ్మద్ మోహినొద్దీన్ కథనం మేరకు.. నార్సింగికి చెందిన తాటికొండ భూమవ్వతో మరో ఇద్దరు ప్రభుత్వ ఆస్పత్రి వైపు వెళ్తుండగా నర్సంపల్లి వైపు వెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి ఢీకొట్టింది. అక్కడే పార్క్ చేసిన స్కూటిని కూడా ఢీకొని మురికికాల్వలో పడిపోయింది. ఈ ప్రమాదంలో భూమవ్వ కాలు విరగగా, మరో ఇద్దరికీ గాయాలయ్యాయి. వెంటనే వారిని రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవైట్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పూర్వపు విద్యార్థుల శ్రమదానం



అల్లాదుర్గం జెడ్పీ పాఠశాలకు పైపులైన్ వేసిన విద్యార్థులు

అల్లాదుర్గం(మెదక్): పాఠశాలలో పూర్వపు విద్యార్థులు శ్రమదానం పనులు చేశారు. అల్లాదుర్గం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో బురదమయంగా మారుతోంది. ఈ విషయం గమనించిన పూర్వపు విద్యార్థులు శ్రీరాం యూత్ సభ్యులు పాఠశాలలో బుధవారం శ్రమదానం నిర్వహించారు. అలాగే సొంత నిధులతో పైపులైన్ వేసి విద్యార్థులకు, ఉపాధ్యాయుల ఇబ్బందులను తొలగించారు. కార్యక్రమంలో వీరప్ప టీచర్, శ్రీరాం యూత్ సభ్యులు శ్రవణ్, భాస్కర్‌రెడ్డి, సతీశ్, షరీఫ్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **ఉత్తమ సేవ అవార్డుకు ఎంపిక**



హెచ్‌సీ దేవదాస్

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దేవదాస్ ఉత్తమ సేవ అవార్డుకు ఎంపికయ్యారు. విధులపై అంకిత భావంతో పనిచేసినందుకు ప్రభుత్వం గుర్తించి అవార్డుకు ఎంపిక చేసింది. గురువారం స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకొని మెదక్‌లో నిర్వహించే కార్యక్రమంలో దేవదాస్ అవార్డు అందుకోనున్నారు.

- **బీజేపీ ఆధ్వర్యంలో బంద్**

కొల్చారం(నర్సాపూర్): బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మండలంలోని రంగంపేటలో గురువారం బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బంద్ చేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను, వ్యాపార సంస్థలను మూసి వేయించారు. ఈ సందర్భంగా గ్రామాధ్యక్షుడు గిరి మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు చేసి హత్య చేయడం, వారి వ్యాపార సంస్థను ధ్వంసం చేయడం, దేవాలయాలను కూలగొట్టడం సరికాదన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సంఘాలు ఒక్కతాటిపైకి వచ్చి హిందువుల రక్షణ కోసం ఐక్యరాజ్యసమితిపై ఒత్తిడి తేవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగరాజు, పోచేందర్, సాయి, సాగర్, అర్జున్, నవీన్, శ్రీకర్, గణేశ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

- **నేటి రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి**

శివ్వంపేట(నర్సాపూర్): దివంగత వాకిటి లక్ష్మారెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం నర్సాపూర్‌లో నిర్వహించే రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్ అన్నారు. ఉదయం 11 గంటలకు కంజర్ల యాదవ్ ఫంక్షన్‌హాల్ రక్తదాన శిబిరం నిర్వహించడంతో పాటు విద్య వికాస్ అవార్డులు అందజేస్తారని చెప్పారు. లక్ష్మారెడ్డి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

- **ఆటోను ఢీకొట్టిన బైక్.. ముగ్గురికి తీవ్రగాయాలు**

చిన్నశంకరంపేట(మెదక్): రామాయంపేట నుంచి నార్సింగి మండలం సంకాపూర్‌కు ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను సంకాపూర్ నుంచి బైక్‌పై వస్తున్న వ్యక్తులు ఎదురుగా వచ్చి ఢీకొట్టారు. మంగళవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో బైక్‌పై వస్తున్న చేగుంట మండలం కర్నాల్‌పల్లికి చెందిన బక్కని బాబు, బొమ్మల ప్రవీణ్, బైండ్ల మనుమంత్ తీవ్ర గాయాలకు గురికాగా రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి ఎస్‌ఐ అహ్మద్ మోహినొద్దీన్ తెలిపారు.

- **దుండగుడి అరెస్ట్ నాలుగు తులాల పుస్తెలతాడు స్వాధీనం**

రామాయంపేట(మెదక్): వృద్ధురాలి మెడలోని బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన యువకుడిని బుధవారం అరెస్ట్ చేసినట్లు సీఐ వెంకట రాజాగౌడ్ తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈనెల 12న దోబీగల్లీ ప్రాంతంలో చంద్రపు అనసూయ అనే వృద్ధురాలి మెడలోని నాలుగు తులాల బంగారు పుస్తేలతాడును తీసుకొని పారిపోయాడు. పోలీసులు అతన్ని అరెస్ట్ చేసి, పుస్తెలతాడు స్వాధీనపర్చుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

- **రైతుకు గాయాలు**

రామాయంపేట(మెదక్): వ్యవసాయ బోర్లవద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఫీజ్ వైరు వేస్తున్న క్రమంలో కరెంట్ షాక్‌తో మండలంలోని ఝాన్సిలింగాపూర్‌కు చెందిన రైతు లక్ష్మయ్య బుధవారం తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ రైతును చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఎస్‌ఐ బాల్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

- **మాంసాహారం, మద్యం విక్రయించొద్దు**

మనోహరాబాద్(తూప్రాన్): స్వాతంత్య్ర దినోత్సవ పర్వదినాల్లో మండలంలో మాంసాహారం, మద్యం విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు యువకులు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ సుభాష్‌గౌడ్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

- **చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి**

చేగుంట(తూప్రాన్): చికిత్స పొందుతూ బుధవారం వృద్ధురాలు మృతి చెందింది. మండలంలోని బోనాల్ గ్రామానికి చెందిన బండారి బుచ్చవ్వ(69) కుటుంబ కలహాలతో మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ బుచ్చవ్వ బుధవారం మృతి చెందింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బాలరాజు తెలిపారు.

- **వృద్ధుడి అదృశ్యం**



మొగులయ్య

చిలప్‌చెడ్(నర్సాపూర్): మతిస్థిమితం సరిగ్గా లేని వృద్ధుడు అదృశ్యమైన సంఘటన మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో చోటు చేసుకుంది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలప్‌చెడ్‌కు చెందిన మొగులయ్య(75). ఈ నెల 9న సాయంత్రం 4 గంటలకు బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో అతని కుమారుడు పండరి పరిసర ప్రాంతాల్లో వెతికిన, బంధువులను ఆరా తీసిన ఎలాంటి ఆచూకి దొరకలేదు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్‌ఐ మిస్బావుద్దీన్ అన్నారు. మొగులయ్య 5.6 అడుగుల ఎత్తు, చామనఛాయ, సన్నగా ఉంటాడు. తెల్లని చొక్కా, తెల్లి దోతి ధరించాడు. వివరాలు తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు.

- **వ్యక్తి బైండోవర్**

శివ్వంపేట(నర్సాపూర్): గంజాయి మొక్కలు సాగుకు పాల్పడిన వ్యక్తిని గురువారం ఎక్సైజ్ సిబ్బంది తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. మండల పరిధిలోని నవాబుపేట గ్రామ పరిధిలో నెల రోజుల క్రితం బిహార్ రాష్ట్రానికి చెందిన లాల్‌కుస్లి పుష్కక్ వద్ద గంజాయి మొక్కలు గుర్తించిన ఎక్సైజ్ సిబ్బంది అతనిపై కేసు నమోదు చేశారు. జైలుకు వెళ్లి వచ్చిన అనంతరం గురువారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారి ఎదుట బైండోవర్ చేశామని ఎక్సైజ్ సీఐ పద్మ తెలిపారు.

- **వ్యాపారి శ్రీధర్‌గుప్తా ఆస్తుల వేలం**

కొల్చారం(నర్సాపూర్): నర్సాపూర్ పట్టణానికి చెందిన పైడి శ్రీధర్‌గుప్తా ఆస్తులను బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వేలం వేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం హరికృష్ణ, తహసీల్దార్ గఫూర్ మియా, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఆర్‌ఐ ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.